క్లుప్తంగా

ఘనంగా ఆవుల జాతర


చిత్రలింగేశ్వర స్వామికి పూజలు చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

శెట్టూరు: మండల పరిధిలోని చింతర్లపల్లిలో బుధవారం ఆవుల జాతర ఘనంగా జరిగింది. యల్లమ్మ, చిత్రలింగేశ్వరస్వామికి మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రత్యేక పూజలు చేయించారు. నియోజకవర్గంలో ప్రజలు, రైతులు సంతోషంగా ఉండి, పశువులు, పంటలకు రోగాలు రాకుండా రక్షించాలని దేవుళ్లను వేడుకున్నారు. ఈరన్న స్వామి దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవుడి మాన్యం పది ఎకరాలు ఎండోమెంట్‌లో ఉండేలా చూస్తామన్నారు. అనంతరం రైతులు ఎడ్లబండ్లను కట్టి గుడిచుట్టూ తిప్పారు. గొర్రెలు, ఆవులను గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న యాదవ్, సచివాలయాల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, మాజీ సర్పంచ్ బొమ్మజ్జి రమేష్, నాయకులు పోస్ట్ రామకృష్ణ, బాబు, అంజి, బాబురావు, కరియన్న, జంపన్న, మల్లికార్జున, మాలింగ, మూర్తి, వన్నూరుస్వామి తదితరులు నాల్గొన్నారు.

'పేదల కష్టాలు తీరాయి'


సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప

రాయదుర్గంటౌన్: జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక పేదల కష్టాలు తీరాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 13వ సచివాలయం పరిధిలోని 22, 25 వార్డుల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు. తొలుత సచివాలయంలో 22వ వార్డు కౌన్సిలర్ పెద్ద వన్నూరుస్వామితో కలిసి అభివృద్ధి, సంక్షేమ బోర్డును ప్రారంభించారు. అనంతరం సచివాలయ సమీపంలో పట్టణ కన్వీనర్ అరవా శివప్పతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోవిందరాజులు, షబ్బీర్, పద్మజ, చన్నవీర, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ఉరుసు ప్రారంభం


ప్రత్యేక అలంకరణలో స్వామివారి సమాధి

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరులో సర్మస్ హుస్సేనీ స్వాముల ఉరుసు ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మసీదు వద్ద నుంచి దర్గా వద్దకు గంధం తీసుకొచ్చి మహోత్సవం నిర్వహించారు. అనంతరం వన్నూరుస్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం ఒకటో దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

క్యాంపుల పేరుతో విధులకు సర్వేయర్ డుమ్మా!

రాయదుర్గం: రాయదుర్గం సర్వేయర్ బాల గంగయ్య క్యాంపుల పేరుతో తరచూ విధులకు డుమ్మా కొట్టేస్తున్నారు. వారం రోజుల నుంచి తహసీల్దార్‌కు సైతం సమాచారం ఇవ్వకుండా, ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. ఫలితంగా అర్జీదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ పడిగాపులకే పరిమితమైపోతున్నారు. సర్వే పనులన్నీ పెండింగ్‌లో ఉండిపోతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ ఓబుళేషును వివరణ కోరగా.. సర్వేయర్ విధులకు రాని మాట వాస్తవమేనన్నారు. ఈ నెల 24 వరకూ వారం రోజుల పాటు సెలవులో వెళ్లాడన్నారు. ఆ తర్వాత సమాచారం లేదని స్పష్టం చేశారు. గైర్హాజరుపై సంజాయిషీ కోరతామని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి క్రమశిక్షణతో పాటు కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం


సంక్షేమ పథకాల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు


గూళ్లపాళ్యంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

గుమ్మఘట్ట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు నిరంతరాయంగా అందాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్ననే చేసుకుందామని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో శిరిగెదొడ్డి గ్రామంలో బుధవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబును నమ్మరాదని హితవు పలికారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చావో ప్రజలు నిలదీయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సురేశ్‌బాబు, కె.పి.దొడ్డి సర్పంచ్ రమేష్, వైస్ ఎంపీపీ జయమ్మ, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, కాంట్రాక్టర్ ఆర్టీ కాంతారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మాజీ సర్పంచ్ పాలయ్య, గలగల సిద్దప్ప, కలుగోడు గోవిందు, రంగప్ప, రామన్న, లక్ష్మన్న, రాజేష్, రవి, ఎర్రిస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

అన్నివర్గాలకు అండ.. వైఎస్సార్‌సీపీ జెండా

ఉరవకొండ: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ జెండా అండగా నిలుస్తోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వజ్రకరూరు మండలం గూళ్యపాల్యం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయ పరిధిలోని సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిను ఆశీర్వదించి సీఎం చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, నారాయణ, నరేంద్రగౌడ్, సురేంద్ర, గాజుల లాలు, మండల నాయకులు వెంకట్ రెడ్డి, ఉస్మాన్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరకముక్కలలో..

విడపనకల్లు: కరకముక్కల గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కరణం భీంరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు రాముల్రెడ్డి, ఉప సర్పంచు జయలక్ష్మి, రామన్న, తిప్పయ్య, నరేంద్రరెడ్డి వార్డు మెంబర్ రాజు, ఈఓఆర్డీ సత్యబాబు ,తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: నర్సాపురం సచివాలయ పరిధిలో సర్పంచ్ నాగవేణి అధ్యక్షతన బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ బోర్డును పార్టీ మండల కన్వీనర్ మచ్చన్నతో పాటు పార్టీ ప్రజాప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. నర్సాపురం సచివాలయ పరిధిలో 38.5 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. వైస్ ఎంపీపీ రేఖ, సర్పంచ్‌లు రమేష్, శోభాభాయి, పురుషోత్తం, మండల నాయకులు గోపాల్‌నాయక్, వెంకట్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ చౌదరి పాల్గొన్నారు.

ఉరవకొండ: మోపిడి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం సర్పంచ్ సిద్దార్థ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి సచివాలయ సమీపంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌లు తేజోనాథ్, గోవిందు, పార్టీ రూరల్ కన్వీనర్ సుంకన్న, పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మెన్ అశోక్, ముండాసు ఓబుళేసు, మోపిడి నాయకులు ప్రసాద్, భారతి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

శెట్టూరు: ముఖ్యమంత్రి జగనన్నతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సర్పంచ్ వన్నూరుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ముత్యాలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మంపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులకు గతంలో ఎన్నూడూ లేని విధంగా ప్రభుత్వం రూ.కోట్లలో ఖర్చు చేసిందన్నారు. పథకాల బోర్డును ఆవిష్కరించి, గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఇమాంవలీ, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రంలో..

కణేకల్లు: మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, సర్పంచు కె.వన్నప్ప, మాజీ సర్పంచు కురుబ లోకేష్‌గౌడ్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్‌రెడ్డి, మన ప్చాచారిలు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి ఊళ్లో జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి.. మేలు వివరించి..

బొమ్మనహాళ్: కులమతాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు లోకేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. వైఎస్సార్ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, నాయకులు పయ్యావుల సత్యన్న, ఎంపీటీసీ యువరాజ్‌స్వామి, జి.ఎం నాయుడు, రమేష్, బుజ్జి, కోటేశ్వరరెడ్డి, జయరామ్‌రెడ్డి, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో పేదలకు లబ్ధి

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జయంఫణి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు తిరుమల వెంకటేశులు, సచివాలయాల కన్వీనర్ అర్చన తదితరులు వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం వార్డులో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేకూరిన లబ్ధిపై ఆరా తీశారు. జగనన్న ప్రభుత్వం ప్రతి కుటుంబంలో సంక్షేమం నింపిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, నాయకులు నరేష్, హరి, గాజుల అంజి, జోసెఫ్ కిశోర్, ఉమేష్, గణేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదించండి

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి , పార్టీ మండల కన్వీనర్ బసవరాజు అన్నారు. బుధవారం మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డీ వెంకట్‌నాయుడు అధికారులతో కలిసి గ్రామ సచివాలయంలో పథకాల బోర్డును ఆవిష్కరించారు. సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకు పథకాలు అందించారని తెలిపారు. మరోసారి జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధర, మహేష్ స్వామి, నాగరాజు, నగేష్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.


బ్రహ్మసముద్రం మండలం పడమటి కోడిపల్లిలో పథకాల బుక్‌లెట్లు అందజేస్తున్న నాయకులు


కళ్యాణదుర్గం పట్టణం 12వ వార్డులో జెండా ఎగురవేస్తున్న నాయకులు


విడపనకల్లు మండలం కరకముక్కల్లో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


బెళుగుప్ప మండలం నర్సాపురంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


బ్రహ్మసముద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

అంగన్‌వాడీల బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న సర్వశిక్షా అభియాన్ ఏపీసీ వరప్రసాద్

కళ్యాణదుర్గం: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సమగ్రశిక్ష ఏపీసీ (అడిషనల్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ వరప్రసాద్ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం మన అంగన్‌వాడీ నాడు–నేడు పథకంపై ప్రాజెక్టు స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీ మాట్లాడుతూ.. అంగన్‌వాడీకి వచ్చే ప్రతి చిన్నారికి పూర్వ ప్రాథమిక విద్య బోధన చేయాలన్నారు. నాడు–నేడు పథకం కింద చేపట్టే పనులు నాణ్యతగా ఉండేలా చొరవ చూపాలన్నారు. కళ్యాణదుర్గం ప్రాజెక్టు పరిధిలో 87 అంగన్‌వాడీలకు సొంత భవనాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. నాడు–నేడు పనులపై ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అప్‌డేట్‌గా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

కంబదూరు: నాడు–నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బాగు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సమగ్రశిక్ష ఏపీసీ వరప్రసాద్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు, ఐసీడీఎస్ పీడీ బీఎన్ శ్రీదేవి తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు నాడు–నేడు పనులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కంబదూరు, శెట్టూరు, కుందుర్పి మండలాలకు సంబంధించి నాడు–నేడు రెండో విడతలో 91 అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ వనజ అక్కమ్మ, సూపర్‌వైజర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గజగౌరీదేవి పూల రథోత్సవం

విడపనకల్లు: పాల్తూరు, పీసీ.కొత్తకోట గ్రామంలో గ్రామంలో బుధవారం గజగౌరీదేవి పూల రథోత్సవం వైభవంగా జరిగింది. గజ గౌరీదేవిని తెల్లవారు జామున ప్రత్యేకంగా అలంకరించిన ప్రత్యేక పూలరథంలో ఉంచి తప్పెట్ల తాళ మధ్య ఊరేగించారు. గాజుల మల్లాపురం, ఉండబండ, చీకలుగురికి, కరకముక్కల, హావళిగి,ఉరవకొండ కర్నటక నుంచి బళ్ళారి, రూపనగుడి, శంకరబండ, తదితర ప్రాంతాల నుంచి భక్తులు వందల సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక డ్యాన్స్ బృందం సినీగీతాలకు స్టెప్పులు వేసి చూపరులను ఆకట్టుకుంది. పాల్తూరు ఎస్‌ఐ రామచంద్రయ్య సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

విడపనకల్లులో..

మండల కేంద్రంలో బుధవారం కడ్లే గౌరమ్మ పూల రథోత్సవంలో భాగంగా గౌరీదేవికి బసవేశ్వర స్వామి ఆలయంలో ఆడపడుచులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. వేల్పుమడుగు, ఆర్.కొట్టాల, మాళాపురం,కరకముక్కల,వి.కొత్తకోట,తదితర గ్రామాల నుంచి మహిళలు కడ్లే గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న దళితులు

కణేకల్లు: బెణికల్లులో గజగౌరి అమ్మవారిని ఉత్కంఠ వాతావరణంలో దళిత మహిళలు దర్శించుకున్నారు. రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్, కణేకల్లు ఎస్‌ఐ దుగ్గిరెడ్డి, బొమ్మనహాళ్ ఎస్‌ఐ శివతోపాటు పోలీసుల రక్షణ వలయం మధ్య ఎస్సీ కాలనీకి చెందిన బాలికలు, మహిళలు ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకోగానే ఆకతాయిలు రెచ్చిపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజులు తొలగించి ఆ ప్రాంతాన్ని చీకటి మయం చేశారు. అయితే పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ సెల్‌ఫోన్ల టార్చ్‌లైట్ల వెలుగులో దళితులకు అమ్మవారి దర్శనం కల్పించారు.

సంక్షిప్త సమాచారం

ఎలక్ట్రానిక్ మరమ్మతులపై అవగాహన

రాయదుర్గం: ఇంట్లో వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులపై భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేటీఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రఘురామమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రసాద్, నాగప్ప, ఉమర్, షరీఫ్, రవికుమార్, కిరణ్, ఫరీసా ఫిర్దోష్, గురుమూర్తి, విజయ్‌కుమార్, బాబు, సిద్దప్ప తదితరులు ఉన్నారు.

తక్షణ సాయం అందజేత

కంబదూరు: మండల కేంద్రంలోని ఆర్డీటీ కాలనీకి చెందిన శాంతిసాగర్ (44) అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును మృతుడి భార్య సుధమ్మకు వైఎస్సార్‌సీపీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లింగమూర్తి, రామస్వామి, గోపి, మల్లికార్జున, శివప్రసాద్, శ్రీకాంత్ తదితరులున్నారు.

రాయదుర్గంటౌన్: ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమా పథకం పేదలకు బాసటగా నిలుస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా పేర్కొన్నారు. పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం హమాలీ వన్నూరుస్వామి(48) అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేలు తక్షణ ఆర్థికసాయాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ మల్లెపూల మమతతో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాస యాదవ్, వలిబాషా, కౌన్సిలర్లు బుధవారం అందజేశారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు శ్రీలక్ష్మీ, డిష్ గోవిందు, వన్నూరుస్వామి, మాజీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గంగాధర్, బషీర్ అహ్మద్, ఓబ, కొలిమి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఉరవకొండ: పట్టణంలోని వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ నాగరత్న, హెచ్‌ఎం రవీంద్రరెడ్డి, పీఈటీలు నాగరాజు, తాజు, మారుతిలు మాట్లాడుతూ విద్యార్థులు రేవంత్, చిదానందసాయి, ఢిల్లీ, బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఎంపికయ్యారన్నారు. కర్నూలు, వైజాగ్‌ల్లో జరిగిన ఏపీ స్కూల్‌గేమ్స్ ఫుట్‌బాల్‌లో రాష్ట్ర స్థాయి అండర్–14, 17 పోటీల్లో రుచిత, లాస్యప్రియ ప్రథమ స్థానంలో నిలిచి పతకాలు సాధించారన్నారు.

పంట దున్నేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఉరవకొండ: పప్పుశనగ పంటను దున్నేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు మోపిడి గ్రామానికి చెందిన నెట్టెం ఆదినారాయణ, నీలావతి కోరారు. బుధవారం వారు గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. తమ గ్రామానికి చెందిన మదమంచి గణేష్, అఖిలేష్, గార్లదిన్నెకు చెందిన అశోక్, గాయత్రి, గుంతకల్లుకు చెందిన శ్యాంలు కారకులని ఆరోపించారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ అన్బురాజన్, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బోర్ల తవ్వకాలను నియంత్రించండి

కుందుర్పి: అనుమతి లేకుండా వేస్తున్న బోర్ల తవ్వకాలను నియంత్రించాలని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు బుధవారం తహసీల్దార్ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లపై విద్యుత్ భారం పడటంతో లో ఓల్టేజీ సమస్య తలెత్తుతోందన్నారు. కార్యక్రమంలో తిమ్మన్న, మల్లేసి, హరికృష్ణ, రాజశేఖర్ తదితరులున్నారు.

రేపు కళ్యాణదుర్గంలో జాబ్‌మేళా

కళ్యాణదుర్గం రూరల్: ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 1వ తేదీన నవభారత్ ఫర్టిలైజర్స్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయరాం రెడ్డి, జేకేసీ కో–ఆర్డినేటర్ కె.మహేంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు ఉండి, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు జాబ్‌మేళాకు హాజరుకావొచ్చన్నారు. జీతం రూ.10,000 పాటు ఇన్సెంటివ్స్ అందజేస్తారన్నారు. వివరాలకు 9705906621, 8374448848 నంబర్లకు సంప్రదించాలన్నారు.

వికసిత్ భారత సంకల్పయాత్రపై గ్రామసభలు

కూడేరు: చోళసముద్రం, కొర్రకోడు పంచాయతీల్లో 'వికసిత్ భారత సంకల్పయాత్ర' కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పథకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు రమాదేవి, చంద్రశేఖర్ యాదవ్ , మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గంగమ్మ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్, ఎంపీడీఓ ఎంకే బాషా తదితరులు పాల్గొన్నారు.

670 ఎకరాల్లో పండ్లతోటల సాగు

కుందుర్పి: డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో గడిచిన మూడేళ్లలో 670 ఎకరాల్లో చిన్న, సన్నకారు రైతులకు పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం చేయూత అందించిందని ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, ఏపీఓ పరందామ తదితరులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పండ్లతోటల బిల్లుల చెల్లింపుపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మూడేళ్లు నిధులు అందిస్తుందని పేర్కొన్నారు.

రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు

కూడేరు: శివరాంపేటలో ప్రధాన రోడ్డు నుంచి పీర్ల చావిడికి వెళ్లే రోడ్డు, బార్బర్ కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండేవి. గ్రామ వైఎస్సార్‌సీపీ నేతలు, గ్రామస్తులు విషయాన్ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసుకొని ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు మంజూరు చేయించారు.

'సవరణలతోనే స్పష్టమైన ఓటరు జాబితా'

రాయదుర్గం: తప్పుల సవరణతోనే స్పష్టమైన ఓటరు జాబితా తయారవుతుందని, దీనికి క్షేత్రస్థాయి బీఎల్‌ఓ నుంచి తహసీల్దార్ల వరకు పొరపాట్లకు తావివ్వకుండా నిబద్ధతతో పనిచేయాల్సిన అవసరం ఉందని రాయదుర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈఆర్‌ఓ) కరుణకుమారి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

కర్మవీర చక్ర అవార్డు గ్రహీతకు సన్మానం

కళ్యాణదుర్గం రూరల్: మల్లాపురంలో పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాంచన గంగ, డీఎస్ మూర్తి తదితరులు కర్మ వీరచక్ర అవార్డు గహీత నారాయణప్ప దంపతులను బుధవారం సన్మానించారు. రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి అంజనేయులు, మరెన్న పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

కూడేరు: జైపూర్‌లో జనవరి 3 నుంచి జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు కేజీబీవీకి చెందిన 10వ తరగతి విద్యార్థిని హేమావతి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉమాదేవి, పీఈటీ అంజనాదేవిలు బుధవారం తెలిపారు. తిరుపతిలో రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో హేమావతి ప్రతిభకనబరిచిందన్నారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు హేమావతిని అభినందించారు.

నేడు సర్వసభ్య సమావేశం

గుమ్మఘట్ట: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

నాణ్యమైన విద్య అందించాలి

కళ్యాణదుర్గం: పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించాలని డీఈఓ నాగరాజు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం ప్రాముఖ్యతను ఉపాధ్యాయులకు వివరించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పది పరీక్షలకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చారు. పబ్లిక్ పరీక్షలకు భయపడకుండా ఇప్పటినుంచే శ్రద్ధగా చదవాలని సూచించారు. బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గంధం శ్రీనివాసులు, ఎంఈఓ విజయకుమారి, మదన్ మోహన్, ఉపాధ్యాయులు రాయల్ వెంకటేశులు, త్రివిక్రమ రావు, సత్యప్రసాద్, నారాయణస్వామి పాల్గొన్నారు.

కంబదూరు: మెనూ ప్రకారం మీకు భోజనం పెడుతున్నారా? భోజనం రుచిగా, శుభ్రంగా ఉంటోందా లేదా అని జిల్లా విద్యాశాఖాధికారి నాగరాజు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనాన్ని పరిశీలించి ఏజెన్సీ సభ్యులు, విద్యార్థులతో మాట్లాడారు. అదే పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించారు. విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ మధన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.